**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 08.11.2017.**

# సైబర్ నేరాలు, బ్యాంక్‌ల పేరుతో జరిగే ఆర్థిక మోసాలు, ముందస్తు భద్రతా చర్యలపై అవగాహనా సమావేశం

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ఖాతాదారులను ఆకర్షించి వారి దృష్టి మరల్చడం ద్వారా ప్రస్తుతం వ్యవస్థలో జరుగుతున్న సైబర్ నేరాలు, బ్యాంక్‌ల పేరుతో జరుగుతున్న ఆర్థికపరమైన మోసాలు వాటిని కట్టడి చేయడంలో తీసుకోవాల్సిన భద్రతాపరమైన చర్యలు, ముందస్తు జాగ్రత్తలపై ది. 8. 11. 17న విజయవాడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బ్యాంకర్లతో అవగాహనా సమావేశం నిర్వహించడం జరిగింది.

వివిధ ఆన్‌లైన్ షాపింగ్ వెబ్‌సైట్‌ల పేరుతో జరుగుతున్న మోసాలు, బ్యాంక్‌ల కౌంటర్ల వద్ద అపరిచిత వ్యక్తులు చేసే మోసాలు, ఏటిఎం కేంద్రాల్లో జరిగే నేరాలు, ఓ.టి.పి. మరియు ఓ.టి.పి. లేకుండా జరుగుతున్న ఆర్థిక మోసాలు, నగదు రహిత లావాదేవీలు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ లావాదేవీలు, ఖాతాదారులకు సంబంధించి డీమానిటరైజేషన్ అనంతరం ఈ మధ్య కాలంలో ఆర్.బి.ఐ. క్రొత్త నిబంధనలు మరియు బ్యాంకర్ల పాత్ర అనే అంశాలపై ఈ సమావేశంలో చర్చించి పోలీస్ శాఖ పలు సూచనలు మరియు సలహాలు అందించడం జరిగింది. అలాగే వివిధ సమస్యల గురించి బ్యాంకర్ల సందేహాలు తెలుసుకోవడం మరియు త్వరితగతిన ఆ సమస్యలపై స్పందించి తక్షణ చర్యల గురించి చర్చించడం జరిగింది.

ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి నందు ఆంధ్రబ్యాంక్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి.రమణకుమార్ ఐపిఎస్ గారు మాట్లాడుతూ.... నిత్యం వివిధ పద్ధతులను అనుసరించి క్రొత్తతరహా సైబర్ నేరాలను పరిగణలోకి తీసుకుని బ్యాంక్‌లో ఖాతాదారుల నగదుకు భద్రత కల్పించి, వారికి నమ్మకం కలిగించి, మెరుగైన సేవలను అందించే భాధ్యత బ్యాంకర్లపై ఉందని తెలియజేశారు. డీమానిటరైజేషన్ అనంతరం నగదు రహిత లావాదేవీలు విరివిగా పెరిగిన తరుణంలో ప్రతి క్షణం అప్రమత్తంగా, బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఖాతారులు మోసాలకు గురైన సందర్భంలో ఆలస్యంగా పోలీస్‌కు సమాచారం అందజేస్తున్నారని, ఏదైనా మోసం జరిగిన వెంటనే డయల్ 100కు ద్వారా పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించిన పక్షంలో త్వరితగతిన నిందితులను పట్టుకునేందుకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు. నేరస్థులను పట్టుకోవడం పోలీసు శాఖ కర్తవ్యమని అలాగే పోలీస్ శాఖకు కావలసిన సమాచారం అందించడం బ్యాంకర్ల బాధ్యతగా ఆయన తెలియజేశారు.

ముఖ్యంగా బ్యాంక్‌లలో అనుమానాస్పద ఖాతా నంబర్లు, మోసానికి పాల్పడిన వ్యక్తి ఖాతా నంబరు, మోసం చేసిన అనంతరం ఏ బ్యాంక్ నుండి నగదు డ్రా చేశాడు అనే అంశాలు పోలీసులకు తెలియజేసి నేరాలను అదుపు చేయడంతో పోలీస్ శాఖకు సహకరించాలని బ్యాంకర్లకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఖాతాదారుల నగదు భద్రతకు సంబంధించి డీమానిటరైజేషన్ అనంతరం ఆర్.బి.ఐ. ప్రవేశ పెట్టిన క్రొత్త నిభందనలను ప్రస్తావించారు. త్వరితగతిన సైబర్ నేరాలను చేధించి, నిందితులను పట్టుకునేందుకు టార్గెట్ పెట్టుకుని విజయవాడ పోలీసులు కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

సమావేశంలో విజయవాడ లా & ఆర్డర్ 1 డిసిపి శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, ఆంధ్రబ్యాంక్ జనరల్ మేనేజర్ శ్రీ కృష్ణారావు, ప్రాసిక్యూషన్ డైరక్లర్ శ్రీ కోటేశ్వరరావు, విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉన్న వివిధ బ్యాంక్‌ల అధికారులు మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

-- xx --